ప్రజాశక్తి

శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

మనోధైర్యం కోల్పోవద్దు..
అండగా ఉంటాం..

- కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ అనిల్ సుబ్రహ్మణ్యం
- నష్టాలపై కేంద్రానికి సమగ్ర నివేదిక సమర్పిస్తాం
- ఎన్‌టిఆర్ జిల్లాలో కేంద్ర బృందం పర్యటన



బుడమేరును పరిశీలిస్తున్న కేంద్ర బృందం

ప్రజాశక్తి - విజయవాడ, వన్‌టౌన్, ఇబ్రహీంపట్నం

'మనోధైర్యం కోల్పోవద్దు.. అండగా ఉంటాం..' అని వరద నష్టాలపై అంచనా వేసేందుకు వచ్చిన కేంద్రం బృందానికి నేతృత్వం వహించిన కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ అనిల్ సుబ్రహ్మణ్యం భరోసా ఇచ్చారు. నష్టాలపై కేంద్రానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామన్నారు. రైతులు, వరద ప్రభావిత ప్రజలను కేంద్ర బృందం కలిసింది. అనిల్ సుబ్రహ్మణ్యం నేతత్వంలో కేంద్ర బందం గురువారం ఎన్‌టిఆర్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. కేంద్ర బంద సభ్యులైన రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ చీఫ్ ఇంజనీర్ రాకేష్ కుమార్, ఇస్రో - నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) సైంటిస్ట్ డాక్టర్ ఎస్వీఎస్‌పీ శర్మ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారుల నుంచి నష్టాల వివరాలు తెలుసుకున్న అనంతరం ప్రకాశం బ్యారేజీని సందర్శించారు. బ్యారేజీ గేట్లను బోట్లు ఢీకొన్న ప్రాంతాన్ని పరిశీలించి.. జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. బ్యారేజీకి ఎలాంటి ఇబ్బందీ లేకుండా బోట్ల తొలగింపునకు జరుగుతున్న పనులను పరిశీలించారు. బ్యారేజీకి ఇటీవల కాలంలో వచ్చిన వరద పరిస్థితులను ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన కేంద్ర బందానికి వివరించారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి శాంతినగర్ వద్ద బుడమేరు డైవర్షన్ ఛానల్ (బీడీసీ)కు గండ్లు పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. యుద్ధప్రాతిపదికన గండ్లను పూడ్చిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక శాసనసభ్యులు వసంత కష్ణప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావులతో కేంద్ర బంద సభ్యులు చర్చించారు. గట్ల బలోపేతానికి చేస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలులో వరి పంటకు జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఈ గ్రామ పరిధిలో 643 ఎకరాల వరిపంటపై వరదలు ప్రభావం చూపినట్లు వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. ఆ తర్వాత విజయవాడ జక్కంపూడిలో (మిగతా 2లో)



విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ ఎంబి స్టేడియంలో జరిగిన సిపిఎం ప్రజారక్షణ భేరి సభలో ఇతర ముఖ్యనేతలతో

ఉమ్మడి కృష్ణాతో ఎంతో అనుబంధం




ఈ ఏడాది మేలో గన్నవరంలో జరిగిన ఇండియా వేదిక అభ్యర్థుల ఎన్నికల సభలో మాట్లాడుతూ...

ప్రజాశక్తి-విజయవాడ: సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎంతో అనుబంధం ఉంది. ఏచూరి మరణం ఆ పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ సందర్భాల్లో ఈ ప్రాంతంలో పాల్గొన్న పార్టీ కార్యక్రమాలను, ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. ఏచూరి కొద్దికాలం విజయవాడలోనూ చదువుకున్నారు. విజయవాడ లబ్బీపేట (ప్రస్తుతం ఆంజనేయ జ్యూయలరీ) సమీపంలోని ఇంట్లో నివాసముంటూ ఆరు, ఏడు తరగతులు (మిగతా 2లో)



విజయవాడలో జరిగిన సిపిఎం ప్రజారక్షణభేరి ర్యాలీలో గిరిజనులతో నృత్యం చేస్తూ...



విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో ఈ ఏడాది మేలో జరిగిన ఇండియా వేదిక ఎన్నికల సభలో అభివాదం చేస్తూ....



విజయవాడలోని శ్రీశ్రీభవన్లో జరిగిన సంతాప సభలో ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు బాబూరావు, డివి.కృష్ణ, డి.కాశీనాథ్ తదితరులు



కృష్ణాఇజిల్లా బంటుమిల్లిలో జరిగిన సంతాప సబలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

వరదలతో నష్టపోయిన వారిని ఆదుకోవాలి
కలెక్టర్‌కు సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ విజ్ఞప్తి

ప్రజాశక్తి-విజయవాడ: భారీ వర్షాలు, కృష్ణా నది, బుడమేరు, మున్నేరు, పాలేరు తదితర వాగులకు వచ్చిన వరదల మూలంగా నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని కోరుతూ గురువారం సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనకు వినతిపత్రం పంపారు. ఇటీవల కృష్ణానదికి, బుడమేరు, (మిగతా 2లో)

ఆదర్శం ఏచూరి

- పలువురు సిపిఎం నేతల నివాళి
- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా సంతాప సభలు
- విషణ్ణవదనంలో శ్రేణులు

ప్రజాశక్తి-విజయవాడ : రాజకీయ వేత్తగా, పార్లమెంటేరియన్‌గా, సిద్ధాంత కర్తగా ఏచూరి అందరికీ ఆదర్శప్రాయులను పలువురు సిపిఎం నేతలు అన్నారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి మృతికి సంతాపంగా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలవ్యాప్తంగా గురువారం సాయంత్రం సంతాప సభలు జరిగాయి. ఏచూరి చిత్రపటానికి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ పార్టీల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజయవాడ గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్లో ఏచూరి చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివికృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాద్, పివి ఆంజనేయులు, కోట కళ్యాణ్ తదితరులు పూలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన సభలో బాబూరావు మాట్లాడుతూ పార్టీలో అంచలంచలుగా ఎదిగి ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన ఏచూరి మృతి సిపిఎంకు, అలాగే దేశానికి, కష్టజీవులు, కార్మికులకు తీరని లోటన్నారు. ఆయన స్ఫూర్తితో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళతామన్నారు. మతాలను రెచ్చగొడుతూ, దేశ ఐక్యతకు చిచ్చుపెడుతున్న బిజెపి-మోడీ పాలనా కాలంలో ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి మరింత నష్టమని, దానిని తీర్చలేనిదని అన్నారు. అంతేగాక మతోన్మాద వ్యతిరేక శక్తులను కూడగట్టడంలో, పోరాడటంలో ఏచూరి (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

అండగా ఉంటాం...

పర్యటించి వరద ప్రభావిత ప్రజలతో కేంద్ర బంద సభ్యులు మాట్లాడారు. ఊహించని విపత్తు వల్ల సర్వం కోల్పోయామని.. ప్రభుత్వం సహాయసహకారాలు అందించి ఆదుకుంటోందని, వరదలు తమ జీవితాలకు చాలా నష్టం కలిగించిందని పేర్కొన్నారు. ఈ బందం వెంట డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులు ఉన్నారు.

వరదలతో అపార నష్టం : కలెక్టర్

జిల్లాలో పర్యటనకు ముందుగా కలెక్టరేట్లో ఛాయాచిత్ర ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా కలెక్టర్ వరదల వల్ల జరిగిన నష్టాన్ని వివరించారు. నగరంలోని 64 కార్పొరేషన్ వార్డుల్లో 32 వార్డులు జలమయమయ్యాయని, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, విజయవాడ రూరల్ మండలాల్లోని కొన్ని ప్రాంతాలపై వరద ప్రభావం పడిందని తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 49,342 మంది రైతులకు చెందిన మినప, పత్తి, పెసర, మొక్కజొన్న, వరి తదితర పంటలకు సంబంధించి 42,328 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందన్నారు. ఈ నేపథ్యంలో ఎస్‌డిఆర్‌ఎఫ్ మార్గదర్శకాలకు అనుగుణంగా రూ.69.74 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ అవసరమని వివరించారు. ఇసుక మేట వేయడం, నేల కోతకు గురవడం వల్ల కూడా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఉద్యానశాఖకు సంబంధించి 5,227 హెక్టార్లలో మిరప, అరటి, పసుపు, కూరగాయలు, పూలు, బొప్పాయి, మామిడి, నర్సరీ, ఆయిల్‌పామ్‌కు రూ.21.73 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు వివరించారు. అలాగే పశుసంవర్ధక శాఖ పరిధిలో రూ.69.41 లక్షల నష్టం జరిగిందన్నారు. కష్ణానది వరద వల్ల జరిగిన నష్టాల పునరుద్ధరణ పనులకు దాదాపు రూ. 635 కోట్లు అవసరమవుతాయని తెలిపారు. అలాగే బుడమేరు గండ్ల పనులకు రూ.36.98 కోట్లు, మునేరు నష్టాలను పూడ్చేందుకు రూ.53.27 కోట్లు అవసరమని పేర్కొన్నారు. మొత్తంగా రూ.730 కోట్ల మేర ఇరిగేషన్ ఆస్తులకు నష్టం జరిగినట్లు వివరించారు. విజయవాడ ఆర్ అండ్ బి సర్కిల్ పరిధిలో 690 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని, వీటి పునరుద్ధరణ పనులకు దాదాపు రూ.189 కోట్లు అవసరమని తెలిపారు. ఇహెచ్‌టి సబ్‌స్టేషన్లు, 33/11 కెవి సబ్ స్టేషన్లు, 33 కెవి ఫీడర్లు, స్తంభాలు తదితరాలకు సంబంధించి రూ.45.14 కోట్ల మేర నష్టం జరిగిందన్నారు. గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) శాఖ పరిధిలో 58 తాగునీటి పథకాలకు నష్టం వాటిల్లిందని, వీటి పునరుద్ధరణకు రూ.114 కోట్ల మేర నిధులు అవసరమని తెలిపారు. పంచాయతీరాజ్, ఐసిడిఎస్ తదితర శాఖలతో పాటు సామాజిక ఆస్తులకూ నష్టం జరిగిందని వివరించారు. పూర్తిస్థాయిలో నష్టగణన ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక బందాల సహాయంతో నష్టాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డిఒ భవానీ శంకర్, సీపీవో వై.శ్రీలత, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, విఎంసి అదనపు కమిషనర్లు డా.ఎ.మహేష్, కేవీ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఆకలి తీరుస్తున్న ఆహార పంపిణీ కేంద్రాలు

ప్రజాశక్తి - విజయవాడ :

వరద బాధితులకు వివిధ ప్రజా, కార్మిక సంఘాలు, సిపిఎం ఏర్పాటు చేసిన భోజనం పంపిణీ కేంద్రాలు గురువారం కూడా కొనసాగాయి. ప్రభుత్వం బాధితులకు అందిస్తున్న ఆహార పంపిణీ నిలిచిపోగా, మరోవైపు సిపిఎం, ప్రజా సంఘాల కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఏడు రోజులుగా 70 వేల మందికి భోజనం పంపిణీ చేశాయి. మొత్తం ఎనిమిది భోజన కేంద్రాలు ప్రజల ఆకలి తీరుస్తున్నాయి. ఈ కేంద్రాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ పి.మధు, కార్యదర్శి పి.మురళీకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ తదితర ప్రజాసంఘాల నేతలు పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఒక్కరోజే 15 వేల మందికి పైగా మధ్యాహ్నం, రాత్రి భోజనం చేశారు. వందలాది మంది కార్యకర్తలు వాలంటీర్లుగా సేవలందిస్తున్నారు. బాధితులతోపాటు వరద బాధితులను ఆదుకునే విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో భోజనం చేస్తున్నారు. నిబద్ధతతో భోజనం కేంద్రాలు కొనసాగించడం పట్ల జన అభినందనలు తెలుపుతున్నారు. నాణ్యతతో వేడి, వేడి భోజనం అందించడం హర్షనీయమని పేర్కొంటున్నారు. శుక్రవారం కూడా భోజనం పంపిణీ కేంద్రాలు కొనసాగుతాయని నేతలు ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం నేతలు బి.రమణ రావు, కే .దుర్గారావు, టీ .ప్రవీణ్, పి.కష్ణ, బోయి సత్యబాబు, కళ్యాణ్, శ్రీదేవి, రామన్న, అశోక్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి కృష్ణాతో ఎంతో అనుబంధం

చదువుకున్నారు. ముఖ్యంగా విజయవాడ నగరానికి అనేక అనేక సార్లు విచ్చేసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సభలు, సమావేశాలకు ఆయన తరచూ హాజరయ్యేవారు. ఈఏడాది మే 10న జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగిన ఇండియా బ్లాక్ అభ్యర్థుల ఎన్నికల ప్రచార సభకు హాజరయ్యారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జునఖర్గే, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా తదితరులు ఈ సభలో పాల్గొన్నారు. అంతకు ముందు 2022 ఆగస్టులో సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య మున్సిపల్ స్టేడియంలో జరిగిన సిపిఎం 'ప్రజారక్షణ భేరి' సభలో పాల్గొన్నారు. 1981-82లో విజయవాడలో జరిగిన పార్టీ అఖిలభారత మహాసభకు ఏచూరి ప్రతినిధిగా హాజరయ్యారు. ఆ సభలో సిపిఎం అగ్రనేతలు పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే 2010 ఆగస్టులో విజయవాడలో జరిగిన సిపిఎం జాతీయ విస్తృత సమావేశాల్లో పాల్గొన్నారు. అనంతరం స్వరాజ్యమైదానం (పిడబ్ల్యుడి గ్రౌండ్)లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 1978లో విజయవాడలో జరిగిన ఎస్‌ఎఫ్‌ఐ అఖిలభారత మహాసభకు విచ్చేశారు. ఆ సందర్భంగా జరిగిన ర్యాలీలో పాల్గొని, సభలో మాట్లాడారు. కృష్ణాజిల్లా చల్లపల్లిలోని గుంటూరు బాపనయ్య శ్రామికభవన్, గన్నవరంలోని చింతపల్లి పాపారావు భవన్ (సిపిఎం) కార్యాలయాలను ఏచూరి ప్రారంభించారు. అప్పటి నిడుమోలు అసెంబ్లీ నియోజకవర్గ పరధిలోని చల్లపల్లిలో, ఈ ఏడాది మే 8న గన్నవరంలో సిపిఎం అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన సభల్లో పాల్గొన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ స్థాయి నాయకుడిగా ఎదిగినప్పటికీ ఈ ప్రాంతానికి వచ్చిన సందర్భంలో పార్టీ నాయకులు, కార్యకర్తల భుజంపై చేయి వేసి, ఆప్యాయతగా, ప్రేమగా పలకరించేవారని పలువురు నేతలు జ్ఞాపకం చేసుకుంటున్నారు. ఎప్పుడూ చిరునవ్వుతో ఉండే వారని, ఆయన మృతి వార్తను జీర్ణించుకోలేకున్నామని పార్టీ శ్రేణులు విషణ్ణ వదనంతో నివాళులర్పిస్తున్నాయి.

ఆదర్శం ఏచూరి

ముందుండేవారని, మతోన్మాద వ్యతిరేక పోరాట శక్తులకు కూడా తీరని లోటన్నారు. ఇటువంటి తరుణంలో కమ్యూనిస్టు ఉద్యమం, కార్మిక ఉద్యమాలను బలోపేతం చేయాలని అన్నారు. విద్యార్థి దశలో రెండు సంవత్సరాలు విజయవాడలో, ఆ తరువాత హైదరాబాద్, అనంతరం ఢిల్లీలో ఉన్నత విద్యను అభ్యసించారని తెలిపారు. తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి తుదిశ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం కమ్యూనిస్టు ఉద్యమానికి ఎనలేని కృషి చేసిన మహానేత ఏచూరి అని పేర్కొన్నారు. ఏచూరి తన ఆలోచనలు ప్రజలకు ఉపయోగపడాలనే దిశగా తీర్చిదిద్దుకున్నారని అన్నారు. రాజ్యసభ సభ్యులుగా ఏచూరి ఉన్న కాలంలో ప్రజావ్యతిరేక, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ప్రభుత్వాలను నిలదీశారని గుర్తుచేశారు. ఆయన ప్రసంగాలు చాలా ఆకట్టుకునేవన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ ఏచూరి సైద్ధాంతికచర్చలు, విశ్లేషణలు అత్యంత సులువైన పద్ధతుల్లో చెప్పేవారని అన్నారు. ఆయన మరణం మతోన్మాద వ్యతిరేక శక్తులకు, దేశానికి తీరని లోటన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఏచూరికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరదలతో నష్టపోయిన వారిని ఆదుకోవాలి

మున్నేరు, పాలేరు తదితర వాగులకు వరదల మూలంగా విజయవాడ నగరం, ఎన్టీఆర్ జిల్లాలోని అనేక గ్రామాలకు, ప్రజలకు, ఆస్తులకు జరిగిన అపార నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని, తక్షణమే రూ.10 వేల కోట్లు సహాయంగా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకురావాలని కోరింది. వరద బాధిత ప్రాంతాల్లో సహాయం క్షేత్రస్థాయి వరకు అందించేటట్లు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి ఉదారంగా పూర్తి సహాయం ఇచ్చే విధంగా సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నది. ఈ విజ్ఞాప పత్రంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.కాశీనాథ్, కె.శ్రీదేవి, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు బి.రమణారావు, కె.దుర్గారావు సంతకాలు చేశారు.

ఏచూరి మృతికి తులసీరావు సంతాపం

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి పార్టీ సీనియర్ నాయకులు, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యులు బి.ఆర్.తులసీరావు తీవ్ర సంతాపం తెలిపారు. తాను సిపిఎం ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆయనతో ఎంతో అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. ఏచూరి పార్టీ కార్యకర్తలు, శ్రేణులతో ఎంతో అప్యాయతగా ఉండేవారని గుర్తుచేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి తన సతీమణితో కలిసి నివాళులర్పించారు.

సీతారాం ఏచూరి మృతికి సంతాపం



చల్లపల్లిలో...



ఉయ్యూరులో...

ప్రజాశక్తి-బంటుమిల్లి : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శి నరసింహారావు అన్నారు. బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లో ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. బంటుమిల్లి మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సంతాపం సభలో వై.నరసింహారావు మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచి మార్క్ సిద్ధాంతాలకు ఆకర్షితులై సిపిఎం చేరి, అంచెలంటెలుగా జాతీయ నాయకుడిగా ఎదిగారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కొల్లాటి శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు పరుచూరి ధనశ్రీ, సిపిఎం మండల కమిటీ సభ్యులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసు అజయ్ గౌస్, పొదిలి వెంకన్న, నాగిశెట్టి కృష్ణా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : సీతారాం ఏచూరి మృతికి గుడ్లవల్లేరు సిపిఎం తరుపున గురువారం నివాళ్ళు అర్పించారు. స్థానిక అరేపల్లి రమాదేవి ఇంటివద్ద జరిగిన సమావేశంలో ఎమ్.జయలక్ష్మి అధ్యక్షత వహించగా సిపిఎం గుడ్లవల్లేరు మండల బాధ్యులు బి.వి శ్రీనివాసరావు, సభ్యులు మేకల ఏసురత్నం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : స్థానిక ప్రధాన సెంటర్లో గురువారం సాయంత్రం వామపక్షాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంతాప సభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, సిపిఎం మండల కమిటీ నాయకులు మహమ్మద్ కరీముల్లా, దేవు రామలక్ష్మి, నంద్యాల ప్రభు, కలపాల దానయ్య దేవు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : సీతారాం ఏచూరి మృతికి ప్రొఫెసర్ జి నాగేశ్వరావు సంతాపం తెలిపారు. గురువారం ఉయ్యూరు లోని ప్రధాన కూడలి లో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి సిపిఎం నాయకులు సానుభూతిపరులు నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే శివ నాగేంద్రం, సిపిఎం పట్టణ కార్యదర్శి బి రాజేష్, మహిళా సంఘం నుంచి బి కీర్తి, అట్లూరి రామచంద్రరావు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. సీతారం మృతి దేశానికి, సీపీఎంకు తీరని లోటు అని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, ఏపీ స్టేట్ కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ అన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ** : మొవ్వ మండల సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కాజ లైబ్రరీ సెంటర్ వద్ద నాయకులు నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, సిఐటియు కార్యదర్శి కాకి రాజశేఖర్, సిఐటియు జిల్లా నాయకులు పోలినాయుడు, సిపిఎంకార్యదర్శి కొడాలి కరుణాకర్ రావు తదితరులు నివాళులర్పించారు. **ప్రజాశక్తి-గన్నవరం** : సీతారాం ఏచూరి మృతికి బాపులపాడు మండల కమిటీ నివాళులర్పించింది. మండల కార్యదర్శి శ్రీనివాసరావు, జె ఎస్ పాదం, నల్లి ఆంజనేయులు, రాఘవయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : సీతారాం ఏచూరి మరణంతో తెలుగు జాతి ఒక ఉత్తమ నాయకుణ్ణి కోల్పోయిందని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఏచూరి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొంది, ఉన్నతమైన రాజకీయాలు నడిపారని, అలాగే నాయకున్ని కోల్పోవడం తెలగుజాతికి తీరని లోటని అన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : సీతారాం ఏచూరి మతికి అవనిగడ్డ సిపిఎం శాఖ కార్యదర్శి గురిపర్తి శ్రీనివాసరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. కనకారావు సంతాపం తెలిపారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : పమిడిముక్కల మండలంలోని వీరంకిలాకుల వద్ద జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొల్లి వెంకటరామయ్య, రాజులపాటి రామాంజనేయులు, కొల్లి ఏసు పాల్గొన్నారు. పామర్రు : పామర్రు సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ గంగాధరప్రసాద్, ముళ్లపూడి విల్సన్, యార్లగడ్డ శ్రీనివాసరావు, ఇంటి రాజు, కె. నాగభూషణం, చలపాటి కృష్ణ, కె. లక్ష్మణరావు, మన్నే శ్రీను, మురళీ, యేసు తదితరులు పాల్గొన్నారు.

వికెఆర్ కళాశాల మాజీ అధ్యక్షులు రామచంద్రమ్మ మృతి



రామచంద్రమ్మ

ప్రజాశక్తి-గన్నవరం : వేములపల్లి కోదండ రామయ్య కళాశాల మాజీ అధ్యక్షులు రామచంద్రమ్మ మొటపర్తి హైదరా బాద్ బంజారాహిల్స్‌లోని స్వగృహంలో మరణించారు. కళాశాల అభివృద్ధికి ఆమె ఎనలేని కృషి చేశారు. ఆమె కుమారుడు వెంకట్ మొటపర్తి ప్రస్తుతం కళాశాల అధ్యక్షులుగా పని చేస్తున్నారు. గన్నవరం మండలం కేసరపల్లి ఎదుట కళాశాల నూతన ప్రాంగణం ఏర్పాటు చేయడంలోనూ ఆమె తగిన సహకారం అందించారు. ఇటీవల కళాశాల ఆవరణలో వేములపల్లి కోదండ రామయ్య కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో రామచంద్రమ్మ పాల్గొన్నారు. కళాశాల యాజమాన్య కమిటీ ఆమె మతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపింది. ఆమె భౌతిక కాయానికి శనివారం హైదరాబాదులో అంతిమక్రియలు జరుగుతాయని కుమారుడు వెంకట్ తెలిపారు.



కేక్ కత్తిరించి బంధువులకు తినిపిస్తున్న శ్రీనివాస్

వికృర్తి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత వికృర్తి వెంకట శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఆయన కార్యాలయం దగ్గర అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేయగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ కుటుంబ సమేతంగా శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు . అనంతరం అవనిగడ్డ సంతబజార్లోని వినాయక పందిరిలో రామాలయం వద్ద ఏర్పాటుచేసిన పందిరిలో నిమజ్జనోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన సోదరుడు వికృ ర్తి రాంబాబు, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కోడూరు** : వికతి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను గురువారం కోడూరులోని పంచాయతీ రోడ్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. మాజీ ఎంపీపీలు పెద్ది భాస్క రరావు, మాచర్ల భీమయ్య, మాజీ ఎంపీటీసీవీరబాబు పాల్గొన్నారు.



ఎరువుల విక్రయాలను ప్రారంభిస్తున్న మండలి వెంకట్రామ్

ఎరువుల విక్రయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : రైతులకు ఎరువులు అందు బాటులో ఉన్నట్లు నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం తెలిపారు. గురువారం అవనిగడ్డ మండల పరిధిలోని మోదుమూడి పిఎసిఎస్ వద్ద రైతులకు ఎరువుల విక్రయాల కార్యక్రమంలో వెంకట్ రామ్ పాల్గొని మాట్లాడుతూ సహకార సంఘంలో 15 టన్నుల ఎరువులు రైతుల కోసం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో రావి అమ్మారావు, కూటమి నాయకులు బచ్చు రఘురాం ప్రసాద్, బచ్చు నారాయణ, పాల్గొన్నారు

గొడుగులు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో అన్నదానం, గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వర్రె ఈశ్వరరావు 7వ వర్ధంతి సందర్భంగా మామిడికోళ్ల సర్పంచ్ విజయలక్ష్మి, కుటుంబ సభ్యుల సహకారంతో 50 మంది నిరుపేదలకు అన్నదాన, గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. లయన్స్ సభ్యులు వై పి సి ప్రసాద్, మోహనరావు పాల్గొన్నారు.

17 నుంచి స్వచ్ఛతాహి సేవ : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లాలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు .రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో సంభవించిన వరదలు, స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ కలెక్టరేట్ నుండి సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో కష్ణానది, బుడమేరు వరదలు కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నాయని, తాగునీరు కలుషితమై సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, కావున గ్రామాల్లో పట్టణాల్లో పారిశుధ్యం పై దష్టి కేంద్రీకరించాలన్నారు. అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి పరిష్కరించుకొని స్వచ్ఛభారత్ దివస్ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

మాజీ ఎంపిటిసి మృతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : తెలుగుదేశంపార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ ఎండి రఫీ(ఎల్ఫీ రఫీ) (47) గురువారం ఉదయం ఆకస్మిక మతిచెందారు. ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది కోలు కుంటున్న రఫీ బుధవారం రాత్రి తిరిగి అనారోగ్యానికి గురికాగా కుటుంబ సభ్యులు విజయవాడ ఓప్రైవేట్ హాస్పిటల్కు తరలించగా చికిత్స పొందుతూ మతిచెందాడు. రఫీ భౌతిక ఖాయాన్ని ఎమ్మెల్యే బో డెప్రసాద్, మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ చైర్మన్లు జంపాన పూర్ణచంద్రరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

ఎస్‌సి,ఎస్‌టి కేసు కొట్టివేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రముఖ న్యాయవాది, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలపై 2017లో ప్రభుత్వ వైద్యశాల ఎదుట చేపట్టిన దీక్షల సందర్భంగా ఆయనపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదైంది. ఈకేసును మచిలీపట్నం పదో నెంబరు అదనపు జిల్లా కోర్టులో విచారణ జరిపి న్యాయమూర్తి కేసు కొట్టి వేసినట్లు వేణుగోపాల్ తెలిపారు.

నేటికీ అందని కౌలు రైతుల గుర్తింపు కార్డులు



ఇన్చార్జ్ తహశీల్దార్‌కు గోడు వెళ్ళబోసుకుంటున్న మహిళా రైతు

ప్రజాశక్తి-పెడన : తాము రైతు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, పలువురికి చెందిన భూములను ఏళ్ల తరబడి సాగు చేస్తున్నామని అయినప్పటికీ తమకు కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడంపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారితో పాటు మహిళా రైతుల కూడా స్థానిక తాసిల్దార్ కార్యాలయాన్ని చేరుకుని ఇంచార్జ్ తాసిల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పక్షం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు తమ వరి పంట పూర్తిగా మునిగి పోయాయని సర్వేకి వచ్చిన పలు శాఖల అధికారులకి కౌలు గుర్తింపు కార్డులు లేకపోవడంతో తమ పేర్లను నమోదు చేసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని 24 పంచాయితీలు 39 శివారు గ్రామాల్లో 9500 హెక్టార్లల లో పైగా వరి సాగు పంట సాగు అవుతుంది. మండలంలోని పలు గ్రామాల్లో అత్యధికంగా వరి పంట నష్టపోయింది. అయితే సంబంధిత రెవెన్యూ వ్యవసాయ అధికారులు మాత్రం శనివారం ఉన్నతాధికారులకు పంట నష్టం నివేదిక అందించనున్నారు. ఈ తరుణంలో అయితే ఉరివి, గాయంపాడు, కాకర్లమూడి, కాకర్లమూడి పాలెం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో కౌలు రైతుల గుర్తింపు కార్డులు అధికారులు సకాలంలో ఇవ్వలేదని కేవలం పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్న రైతులకు మాత్రమే సర్వే చేస్తూ ప్రతిపాదనలు రూపొందిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఇంచార్జ్ తహసిల్దార్ పూర్ణచంద్రరావు రైతులతో మాట్లాడుతూ తన ఇటీవలే ఇన్చార్జి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారని, సదరు రెవెన్యూ అధికారి, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు.

పోలీసు అకాడమీకి స్థల పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ కోసం గన్నవరం మండలం కొండపావులూరులో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్థల పరిశీలన చేశారు. గురువారం సాయంత్రం ఆయన జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి కొండపావులూరు సర్వే నంబర్ 6లో ఉన్న 42 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు.గుడివాడ ఆర్డిఓ పి పద్మావతి, గన్నవరం తహసిల్దార్ శివయ్య తదితరులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.



మ్యాప్ పరిశీలిస్తున్న అధికారులు

విరాళాల సేకరణ శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వరద బాధితుల సహాయార్థం మండల ప్రజలు తమ విరాళాలు అందించాలని హై-5 యూత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోత్ర నాగబాబు కోరారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు బస్టాండ్ సెంటర్లో గురువారం విరాళాల సేకరణ శిబిరాన్ని ప్రారంభించారు. హై5 యూత్ ఫౌండేషన్ మండల అధ్యక్షులు కొల్లి పర అనసూయ పార్థసారథి దంపతులు, గోత్రు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పౌష్టికాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని భూషణగూళ్ళ అంగనవాడి కేంద్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారనిఅంగనవాడి సూపర్వైజర్ జి అరుణ కుమారి తెలిపారు. గురువారం గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన నిర్వహించారు. అంగనవాడి టీచర్ శివలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
శుక్రవారం
13 సెప్టెంబర్ 2024



నిండా ముంచిన వరద



కేంద్ర బృంద సభ్యులకు నష్టం వివరాలు తెలియజేస్తున్న కలెక్టర్ సృజన



ప్రకాశం బ్యారేజీని పరిశీలిస్తున్న కేంద్ర బృంద సభ్యులు



ప్రకాశం బ్యారేజీ వద్ద బోటును తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యం






ఎన్‌టిఆర్ జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర బృందం సభ్యులు



విజయవాడలోని సింగ్‌నగర్‌లో వరద నీరు తోడుతున్న దృశ్యం



వరదకు పాడైన వస్తువులు ఎండబెట్టిన దృశ్యం



గన్నవరం మండలంలో సాయం అందిస్తున్న దృశ్యం



సింగ్‌నగర్‌లో తగ్గని వరద నీరు



రాజరాజేశ్వరిపేటలో తొలగించిన చెత్త









సింగ్‌నగర్‌లో వస్తువులను ఆరబెట్టుకుంటున్న ప్రజలు



సింగ్‌నగరలో ట్యాంకర్ల ద్వారా మంచినీరు పట్టుకుంటున్న దృశ్యం



సింగ్‌నగర్‌లో పుస్తకాలను ఆరబెట్టుకుంటున్న దృశ్యం




సింగ్‌నగరలో బాధితులకు దాతలు అందిస్తున్న సాయం



సింగ్‌నగరలో వరద నీటికి తడిసిన వస్తువులు





బాధితులకు సిఎం చంద్రబాబుకు మోడల్ డెయిరీ తరుపున చెక్కు అందిస్తున్న ఎండీ పిన్నమనేని ధనప్రకాశ్ తదితరులు



నందివాడ మండలంలో వరద బాధితులకు ఆహారం అందిస్తున్న దృశ్యం



ఘంటసాల మండలంలో వరద బాధితుల సహాయార్థం విరాళం అందిస్తున్న విద్యార్థులు

సీతారాం ఏచూరికి నివాళి



జగ్గయ్యపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు





మచిలీపట్నంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఇబ్రహీంపట్నంలో నివాళులర్పిస్తున్న నాయకులు



పామర్రులో సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తిరువూరులో సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోపిదేవిలో నివాళులర్పిస్తున్న దృశ్యం



బాపులపాడులో నివాళులర్పిస్తున్న దృశ్యం



విస్సన్నపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు



మొవ్వలో నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాసంఘాలు, సిపిఎం ఆధ్వర్యంలో వరద బాధితులకు విస్తృతంగా భోజనం పంపిణీ



విజయవాడలో వరద బాధితులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం



విజయవాడలో భోజనం చేస్తున్న వరద బాధితులు



విజయవాడలో భోజనానికి బారులు తీరిన వరద బాధితులు



ఇబ్రహీంపట్నంలో భోజనానికి బారులు తీరిన బాధితులు



జగ్గయ్యపేటలో భోజనం బాధితులకు వడ్డిస్తున్న దృశ్యం



సీతారాం ఏచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి పలువురు నివాళులర్పించారు. కొండపల్లి ఇందిరమ్మ కాలనీలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి ఎం.మహేష్, సీనియర్ నాయకులు ఏ విఠల్ రావు, డి.కాంతారావు, బి.రామసీత, పాల్గొన్నారు.

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సంతాప సభ నిర్వహించారు. పార్టీ సీనియర్ సభ్యుడు పోలారెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం ఆంజనేయులు, మండల నాయకులు జి.చిన వెంకటరెడ్డి, జి.వి.రంగారెడ్డి, సట్టు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

తిరువూరు : తిరువూరులోని సుందరయ్య భవనంలో ఏచూరి చిత్ర పటానికి సీనియర్ నాయకుడు గుళ్ల పల్లి వెంకటరత్నం చిత్రపడాని పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, నాయకులు ఎస్‌వి.భద్రం, రవి, జయకృష్ణ, కె.వి.రత్నం, పాల్గొన్నారు. **వీరులపాడు :** సిపిఎం మండల కమిటీ సంతాపం ప్రకటించింది. మండల కార్యదర్శి చాట్ల రవి, జుజ్జూరు గ్రామపంచాయతీ సర్పంచ్ రామావత్ కోటి, సిపిఎం సీనియర్ నాయకులు, నివాళులర్పించారు.

విస్సన్నపేట : స్థానిక బస్టాండ్ సెంటర్లో మేకల జ్ఞాన రత్నం అధ్యక్షతన ఏచూరికి సిపిఎం విస్సన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించి సంతాప సభ నిర్వహించారు. మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు, మండల కమిటీ సభ్యులు ధనలక్ష్మి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ మాస్టర్, తాపీ వర్కర్ యూనియన్ అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** ఏచూరి చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి, నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కోట రవికుమార్, దంతాల నరేంద్ర, షేక్ గౌస్ మయా, దంతాల రాజేశ్వరి, ఎస్ రామనాథం, ప్రవళిక నివాళులర్పించారు. **నందిగామ :** నందిగామలో సిపిఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సీతారాం ఏచూరి చిత్ర పటానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కరి వెంకటేశ్వర రావు, గోపి నాయక్, రవి శేఖర్, ఎవి నారాయణ, ఎం శ్రీనివాసరావు,హుస్సేన్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

మంగళగిరిలో త్వరలో క్రికెట్ హబ్ : ఎంపి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రాజధాని ప్రాంతమైన మంగళగిరిలో ఆంధ్ర క్రికెట్ అకాడమీ కార్యాలయంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ సమావేశం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సమావేశం అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ అతి త్వరలో క్రికెట్ స్టేడియం పూర్తి చేసి ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడేందుకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. వైజాగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియానికి కూడా అభివృద్ధి చేస్తామని, ఉన్న క్రికెట్ స్టేడియంతో పాటు త్వరలోనే స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో ఏసీఏ ఉపాధ్యక్షుడిగా వెంకట ప్రశాంత్,. ఏసీఏ కార్యదర్శిగా సానా సతీష్, జాయింట్ సెక్రటరీగా విష్ణుకుమార్ రాజు, కోశాధికారిగా దండ మూడి శ్రీనివాస్, కౌన్సిలర్గా గౌరు విష్ణుతేజ్ పాల్గొన్నారు.



ప్రమాదకర పరిస్థితిలో కాలనీ ప్రజలు

50వ డివిజన్ కార్పొరేటర్ సత్యబాబు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : బుదమేరు వరద ప్రభావం కారణంగా పారిశుధ్యంతో ప్రమాదకర పరిస్థితుల్లో కాలనీ ప్రజలు జీవనం సాగిస్తున్నారని, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. గురువారం కార్పొరేటర్ సత్యబాబు వైఎస్ఆర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పరిస్థితి మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని, లేదంటే కలరా వంటివి విజంభణకు అవకాశం ఉంటుందని తెలిపారు. చిన్న చిన్న హాకర్స్, షాపు యజమానులు లక్షల్లో నష్టపోయారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. కుటుంబానికి రూ.25 వేలు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పర్యటించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏ. కమల, సిఐటియు నగర కార్యదర్శి ఈవీ నారాయణ, ఎంబిబికె రాష్ట్ర బాధ్యులు వి.వి. రామరాజు, వైఎస్ఆర్ కాలనీ నాయకులు కే. రవి, వత్తిదారుల సంఘం నాయకులు పి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అమృతహస్తం ట్రస్ట్ సాయం

ప్రజాశక్తి, భవానీపురం : విజయవాడ వరద బాధితులకు మేము సైతం అంటూ గత పది రోజులుగా 50 వేల మంది వరద బాధితులకు అమత హస్తం చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ దారా కరుణశ్రీ , ట్రస్ట్ సభ్యులు , అలాగే శ్రీజ హెల్పింగ్ హాండ్స్, హైదరాబాద్‌వారు, పూర్ణ ఎం ఈవెంట్స్ అందరూ కలిసి వారికి సహాయ సహకారాలు అందజేశారు. గురువారం అమత హస్తం ఆధ్వర్యంలో విద్యాధరపురం చెరువు సెంటర్ నందు 300 మందికి వస్త్రాలు, స్నాక్స్, ఆహారం కిట్‌లను పంపిణీ చేశారు. రాణిగారి తోట, స్వాతి థియేటర్ వైపు, లేబర్ కాలనీ, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్, వాంబే కాలనీ, సింగ్‌నగర్, ఇలా చాలా ప్రదేశాలలో అవసరమైన వారికి పాలు, పెరుగు, బిస్కెట్లు, రసగుల్ ప్యాకెట్లు అందిస్తున్నట్లు తెలిపారు.

కృష్ణా మిల్క్‌యూనియన్‌కు సాయం అందించాలని వినతి

ప్రజాశక్తి, భవానీపురం : వరదలకు తీవ్రంగా నష్టపోయిన కృష్ణా మిల్క్ యూనియన్‌కు కేంద్రం తక్షణ సాయం అందించాలని ముంపు ప్రాంతాల పరిశీలనకు కేంద్ర హోం వ్యవహారాల జాయింట్ సెక్రటరీ అనిల్ సుబ్రహ్మణ్యం సారధ్యంలో వచ్చిన ఇంటర్ మినిస్టిరియల్ సెంట్రల్ కమిటీకి కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు వినతిపత్రం అందచేశారు. గురువారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఎన్టీఆర్ కలెక్టర్ డాక్టర్ గుమ్మళ్ళ సృజన సమక్షంలో కేంద్ర బృందంను కలిసి వరద ముంపు వల్ల కృష్ణా మిల్క్ యూనియన్‌కు జరిగిన అపార నష్టాన్ని చలసాని ఆంజనేయులు వివరించి వారికి వినతిపత్రం అందజేశారు.



వినతిపత్రం ఇస్తున్న ఆంజనేయులు

వస్త్రాల కిట్లు అందజేత

విజయవాడ అర్బన్ : అకాల వర్షాల కారణంగా ముంపుకు గురై తినటానికి తిండి కట్టుకోవడానికి బట్ట కూడా లేకుండా నష్టపోయిన వరద బాధితులకు ప్రతిఒక్కరు సహాయంగా నిలవాలని ఎపి ఎన్‌జిఒస్ రాష్ట్ర అధ్యక్షులు కెవి.శివారెడ్డి అన్నారు. చిట్టినగర్‌లోని కలరా హాస్పిటల్ సమీపంలో గల విఎంసి కాలనీలో గురువారం ఎపి ఎన్‌జిఒస్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ ఆధ్వర్యంలో జిల్లా ఏపీ ఎన్జీజీఓస్ సంఘం తరుపున వరద ముంపుకు గురైన కుటుంబాలకు ఎన్జీజీఓస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తమ నాయుడు చేతుల మీదగా దుప్పట్లు టవర్స్,లుంగీ, చీరతో కూడిన వస్త్రాల కిట్ ను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తమ నాయుడు, జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యా సాగర్ మాటాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీఓస్ రాష్ట్ర సంఘం నాయకులు వి దస్తగిరి రెడ్డి, డివి రమణ, ఎ రంగారావు, కె జగదీష్, తదితరులున్నారు.

నిత్యావసరాలు పంపిణీ

జగ్గయ్యపేట : వరదల వల్ల ముంపునకు గురైన ప్రాంతాల వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆరు రకాల సరుకులను అందించే కార్యక్రమం చేపట్టింది. గురువారం పట్టణంలో కాకాని నగర్, యానాదుల కాలనీ, మండలంలోని బలుసుపడు గ్రామ బాధితులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా బాధితులకు నిత్యవసరాల సరుకుల కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, జగ్గయ్యపేట పట్టణ టిడిపి సెక్రెటరీ మైనేని రాధాకష్ణ, కౌన్సిలర్లు సామినేని మనోహర్, పేరం సైదేశ్వర రావు మరియు కూటమి నాయకులు మరియు అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, నియోజకవర్గ తెలుగు రైతు సంఘం అధ్యక్షులు కానూరి కిషోర్, తక్కెళ్ళపాడు గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు, బలుసుపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పసుల నరసింహారావు, తక్కెళ్ళపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు వసురాం, బలుసుపాడు మాజీ సర్పంచ్ చల్ల వరమ్మ, వల్లెపు శ్రీను మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భోజన పంపిణీ శిబిరాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సిపియం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సుందరయ్య స్మారక వరద బాధితుల సహాయక శిబిరం భోజనం పంపిణీ కేంద్రం 6వ రోజు కొనసాగింది. ప్రతిరోజు ఫెర్రి రామాలయం వద్ద గత ఆరు రోజుల నుంచి 500 మందికి పైగా భోజనాలు చేస్తున్నారు. అనేకమంది దాతల సహకారంతో ఈ శిబిరం కొనసాగుతుంది. వస్తు రూపమైన గాని బియ్యం నిత్యావసర వస్తువులు దాతలు ఎవరైనా వచ్చి ఇవ్వదలుచుకుంటే ఫెర్రి రామాలయం వద్ద, కొండపల్లిలోని శాంతినగర్ ఇందిరమ్మ కాలనీలో సిపిఎం శిబిరంలో ఇవ్వొచ్చాని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి ఈ శిబిరాన్ని కొనసాగిస్తామని దాతలు సహకరించాలని సిపిఎం కార్యదర్శి ఎం.మహేష్ కోరారు.

జగ్గయ్యపేట : మండలంలోని బూదవాడలో రెండో రోజు గురువారం సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో 500 మందికి భోజన ఏర్పాట్లు చేశారు. ఎస్సీ కాలనీలో ఈ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల ప్రారంభించారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ పాలేరు పొంగిపొర్లి ఎస్సీ, ఎస్టీ కాలనీలలో వరదల వలన అనేక నష్టం వాటిల్లిందన్నారు. ఇళ్లలో సామాన్లు, సరుకులు కొట్టుకుపోయాయని అన్నారు. ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ.50 వేలు, 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేయాలని కోరారు. ఎలక్ట్రానిక్ వస్తువులు ఈ వరదల్లో దెబ్బతిన్నాయని వాటికి మరమ్మతులు, బైక్ రిపేర్లను ఉచితంగా చేయించాలని, వరద బాధిత ప్రాంతాల్లో రెండు నెలలపాటు డ్వాక్రా, బ్యాంకు రుణాలను కట్టకుండా ఉండేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోట రవికుమార్, కోట కృష్ణ, దంతాల నరేంద్ర, బాలు, బూచమ్మ కె రామకష్ణ షేక్ బడే మియా, గ్రామ మాజీ సర్పంచ్ బి.బాబురావు, టిడిపి నాయకులు గడ్డం ఏసుబాబు, సిఐటియు నాయకులు కె.గోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గోపి నాయక్, ఆశా వర్కర్లు దుర్గ భవాని, ఎం వెంకటరమణ, ఎస్ శారద, బేబీ రాణి, వీరమ్మ, కె అనిత, ఎన్.ముత్యాలు, ఎం.పద్మ, డి.సుధారాణి, అంగన్వాడీ వర్కర్ యూనియన్ నాయకులు పి.సుశీల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.ఎలకమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి పారిశుధ్య కార్మికురాలు శాంత తదితరులు పాల్గొన్నారు.

బుడమేరు పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి శాంతి నగర్ వద్ద బుడమేరు గండ్లు పడిన గట్టు బలోపేత పనులను మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం పరిశీలించారు. రాబోయే రోజుల్లో రిటైనింగ్ వాల్ కట్టి 35 వేల క్యూసెక్కులు నీరు వెళ్లేలా గట్లు బలోపేతం చేస్తామని అన్నారు. బుడమేరుకు పడిన గండ్లు, జరిగిన నష్టాన్ని సెంట్రల్ టీమ్‌కు మంత్రి వివరించారు.

కౌలు రైతు మృతి

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో నరసింహారావు పాలెం గ్రామానికి చెందిన కౌలు రైతు గుండెపోటుతో మృతి చెందాడు. నరసింహారావు పాలెంలో కౌలు రైతు షేక్ నాగుల్ (38) ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి పంట సాగు చేశారు. వర్షాలకు పంట దెబ్బ తినడంతో మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

మిత్రునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రోడ్డు ప్రమాదంలో గాయపడిన పల్లెపాం సురేష్‌కి తన పదో తరగతి స్నేహితులందరూ కలిసి రూ.20 వేలు ఆర్థిక సాయం చేసినట్లు టిడిపి యువ నాయకులు బొమ్మిన కోటేశ్వరరావు తెలిపారు. సహాయ పడ్డ మిత్రుల అందరికీ సురేష్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కూటమి నాయకులు చాట్ల చందా, మల్లాది పోతరాజు, జనసేన మండల అధ్యక్షుడు సి హెచ్.కాంతారావు, చాట్ల అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

తుపాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పి.వి. ఆంజనేయులు కేంద్ర కమిటీ కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 30 నుండి 6 రోజులు పాటు కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను, కౌలు రైతులను, ప్రజలను ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. జిల్లాలో 1.54 వేల ఎకరాల పంట నష్ట పోయిందన్నారు. వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, పెసర మొదలగు పంటలతో సహా కట్టలేరు, బుడమేరు, మున్నేరు, కష్ణ నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న రైతుల విద్యుత్ మోటార్లు పూర్తిగా తడిసిపోయాయన్నారు. కర కట్టలను బలపరచాలని విజయవాడ నుండి కొల్లేరు వరకు అక్కడ నుండి ఉప్పుటేరు సముద్రంలోకి వెళ్లేందుకు ఆటంకంగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని కోరారు రాయనపాడు నుంచి గుంటుపల్లి మజ్జిగ బుడమేరు కు డైవర్షన్ ఛానల్ నిర్మించి కష్ణ నదులకు వరదనీ మళ్లించ వచ్చునని నిపుణులు అభిప్రాయ పడ్డారని ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నిబంధనల్లేకుండా నష్టపరిహారం నమోదు చేయాలి

ప్రజాశక్తి - చందర్లపాడు,నందిగామ : మండలంలోని నీట మునిగిన పంట పొలాలను మాన్యువల్‌గా నమోదు చేయాలని తోటరావులపాడు ఆర్.బి.కె వద్ద ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల ఏరులు, నదులు పొంగి వరదలు వచ్చిన సందర్భంలో రైతుల పంట పొలాలు మునిగి తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం నష్టపోయిన పంట పొలాలను ఎన్యుమారేషన్ చేయమని ఆదేశాలు జారీ చేసినా ఆచరణలో ఈ క్రాప్ నమోదు కానీ నీట మునిగిన పంట పొలాలు ప్రభుత్వం విడుదల చేసిన ఎన్యుమరేషన్ వెబ్ ఆప్షన్‌లో నమోదు కావడం లేదు. ఈ క్రాపు నమోదయి ఉంటేనే న్యూమరేషన్ వెబ్ ఆప్షన్‌లో నమోదవుతున్నాయి. వాస్తవంగా గ్రామాల్లో 30శాతం మాత్రమే ఈ క్రాప్ నమోదయి ఉన్నాయన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు, రైతులు

ములకలపల్లి నాసరయ్య, ఇరుకులపాటి రంగారావు, ములకలపల్లి శేషయ్య, తొండపు వెంకటేశ్వర్లు, ములకలపల్లి వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వైసిపికి మున్సిపల్ చైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, 31వ వార్డు కౌన్సిలర్ గింజపల్లి వెంకట్రావు గురువారం రాత్రి వైసిపికి రాజీనామా చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి నారా లోకేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు.

పుట్టిన తేదీ నమోదు చేయాలని వినతి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్

ఫ్యామిలీ పెన్షనర్ల పుట్టిన తేదీ నమోదు చేయాలని పలు విశ్రాంత ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు కోరారు. స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో గురువారం విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధుల సమన్వయ సమావేశం జరిగింది. ఫ్యామిలీ పెన్షనర్ల పుట్టిన తేదీలు నమోదు కాని కారణంగా అనేకమంది అడిషనల్ క్వాంటం అఫ్ పెన్షన్ పొందలేక ఆర్థికంగా నష్టానికి గురవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ పెన్షనర్ల పుట్టిన తేదీ నమోదు చేయాలని, అందరికీ హెల్త్ కార్డులు పంపిణీ చేయాలని, 12వ పిఆర్సి అమలుకు ఆలస్యం అవుతున్న కారణంగా ఐఆర్ మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి చేబ్రోలు ఆశీర్వాదం వినతిపత్రం ఎస్‌టిఓలు బి రమేష్ కుమార్, డి శ్రీనివాసరావులకు అందజేశారు.

పారిశుధ్య పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - పమిడిముక్కల : పమిడిముక్కల గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని మండల ఈఓపిఆర్‌డి కె.వెంకటేశ్వరావు అన్నారు. గురువారం ఆయన పమిడిముక్కల పంచాయతీ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ గ్రామాల్లో మురుగు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది విష జ్వరాలు వస్తాయన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం వెంకటలక్ష్మి, గ్రామ కార్యదర్శి సుధాకర్ ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సదాశివరావుకు ప్రతిష్టాత్మక పురస్కారం



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : మధుమేహ వ్యాధి చికిత్సా రంగంలో దశాబ్దాలుగా విశిష్ట సేవలందిస్తున్న ప్రఖ్యాత డయాబెటాలజిస్ట్ డాక్టర్ యలమంచి సదాశివరావుకు ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. అమెరికన్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ ఇండియా చాప్టర్ వారిచే గవర్నర్స్ రికగ్నిషన్ అవార్డు ప్రదానం చేయబడింది. ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్ యలమంచి సదాశివరావును పలువురు వైద్యులు ఘనంగా సత్కరించారు. సూర్యారావుపేటలోని ఆరిజన్ హాస్పిటల్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సదాశివరావును పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువలతో వైద్యులు సన్మానించారు. మధుమేహ వ్యాధి చికిత్సా రంగంలో ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ యలమంచి సదాశివరావు మాట్లాడుతూ అమెరికన్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ ఇండియా చాప్టర్ వారిచే అందజేయబడిన ఈ పురస్కారం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గత 38 సంవత్సరాలుగా ఉబకాయంపై ఎన్నో పరిశోధనలు చేసి డయాబెటిస్ తగ్గించేందుకు డయాబెటిస్పూట్ అనే విధానాన్ని తీసుకువచ్చామని దీనివలన 90 శాతం సక్సెస్ రేట్ కూడా సాధించామన్నారు. మన దేశంలో 40 శాతం మంది ప్రజలు డయాబెటిస్ ముప్పు ముంగిట ఉన్నారని అన్నారు. తగినంత వ్యాయామం చేయడం, సక్రమమైన ఆహారపు అలవాట్లతో ఆరోగ్యకరంగా జీవించాలని డాక్టర్ సదాశివరావు సూచించారు. శరీర బరువును అదుపులో ఉంచుకోవడం మద్యమేహ వ్యాధి నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ యలమంచి హిమన, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ అమూల్య పాల్గొన్నారు.

బుడమేరులో అక్రమణలు తొలగించాలి : సిపిఎం



ప్రజాశక్తి - గుడివాడ : కేంద్ర ప్రభుత్వం ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణమే నిధులు విడుదల చేయాలని, బుడమేరు మొదటి నుండి కొల్లేరు చివరి వరకు ఉన్న ఆక్రమణలు తొలగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం గుడివాడ నియోజవర్గంలోని నందివాడ మండలం పుట్టగుంట వద్ద ఉన్న బుడమేరు పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బుడమేరు ఆక్రమణ వల్ల వరదల వల్ల విజయవాడ, కృష్ణజిల్లాలతో పాటు మొత్తం 7 జిల్లాలు పూర్తిగా మునిగిపోయి లక్షాలాధి ఎకారల పంట పోలాలు మునిగిపోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంచనాల ప్రకారం 6వేల 8వందల కోట్లు నష్టం వాటిలినట్లు తెలిపిందన్నారు. కేంద్ర మంత్రి శివారాజ్‌చౌహన్ ఈ ప్రాంతాలలో పర్యటన చేసినప్పటికి కేంద్ర ప్రభుత్వం సహాయం ప్రకటించకపోవడం దారుణమన్నారు. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇంత నష్టం జరిగిన ప్రధాని నరేంద్రమోడి రాకపోవడం బాధాకరమన్నారు. బడాబాబులు బుడమేరు పుట్టిన చోట నుండి కోల్లేరు వరకు వేల ఎకరాల చేపల చేరువులను తవ్వుకుని ఆక్రమణలు చేయడం వల్లే ఇంత నష్టం జరిగిందన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, అల్ ఇండియా కిసాన్ సభ సభ్యులు, రావుల వెంకయ్య, రాష్ట్ర సహయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు వెలగపూడి ఆజాద్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి ఓబులేష్, డేగ ప్రభాకర్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.ఈశ్వరయ్య పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణానికి వేలంపాట

ప్రజాశక్తి - తిరువూరు : భారీ స్థాయిలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌కు అనుమతులు లేవని తిరువూరు నగర పంచాయతీ కమిషనర్ ఒకపక్క కోర్టులో వేసిన చార్జిషీట్ కేసు నడుస్తుండగా మరో పక్క ఆ షాపింగ్ కాంప్లెక్స్‌కు దేవదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో వంశ పారంపర్య ధర్మకర్త ఈ నెల 13న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నారు. తిరువూరు మెయిన్ రోడ్డుకు ఆనుకుని వాటర్ ట్యాంక్‌కు వెళ్లే రహదారి పక్కన అర్ఎస్ నెంబర్ 198/1లో 38 సెంట్లకు సంబంధించిన కన్యకా పరమేశ్వరి సత్రం పేరుతో ఉన్న దేవాదాయ శాఖకు చెందిన సుమారు రూ.10 కోట్లు విలువచేసే భూమిలో వంశ పారంపర్య ధర్మకర్త పేరుతో చలామణి అవుతున్న వైసిపి నాయకుడు దారా శ్రీనివాసరావు దేవదాయ శాఖ అనుమతి పొందకుండా, నగర పంచాయతీ టౌన్ ప్లానింగ్ అప్రూవల్ తీసుకోకుండా అక్రమంగా వాణిజ్య దుకాణాలను మూడు బహుళ అంతస్తుల్లో నిర్మిస్తున్నారని 9వ వార్డు కౌన్సిలర్ ఎం.దుర్గారావు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనికి తోడు కమిషనర్ కూడా అక్రమ నిర్మాణంపై గతనెల 1వ తేదీన ఛార్జిషీటు దాఖలు చేయగా 770/24 నెంబర్‌తో కోర్టులో నడుస్తుంది. కోర్టులో కేసు నడుస్తుందన్న విషయం తెలియదని ఇన్‌స్పెక్టర్ చెప్పటం కొసమెరుపు.

బహిరంగ వేలం నిలుపుదల చేయాలి

కోర్టు పెండింగ్‌లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌కు శుక్రవారం నిర్వహించనున్న బహిరంగ వేలం పాట నిలుపుదల చేయాలని మూడు దుర్గారావు అర్‌డిఓకు ఫిర్యాదు చేశారు. ఈ అక్రమ కట్టడంపై, రెవెన్యూ రికార్డులు తారుమారు చేసిన తప్పులపై సమగ్ర విచారణ జరిపించి తప్పు చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం, భోజనం పంపిణీ

ప్రజాశక్తి - ఘంటసాల

బుడమేరు పరివాహక వరద బాధితుల సహాయార్థం యువిఆర్ గొర్రెపాటి స్కూల్ ఎల్.కే. జీ నుంచి 7వ తరగతి వరకు గల విద్యార్థినీ, విద్యార్థులు, చిన్నారులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా రూ.14,000 ఆర్థిక సాయాన్ని గొర్రెపాటి ఫౌండేషన్ ప్రతినిధి కొండపల్లి రామకష్ణ, యు.వి.ఆర్ గొర్రెపాటి స్కూల్ ప్రిన్సిపల్ లోయ నాగేశ్వరరావులకు గురువారం అందజేశారు.

మోపిదేవి : మోపిదేవి మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలైన బొబ్బర్లంక , కే కొత్తపాలెం గ్రామాల్లోని మూగజీవాలకు శివరామపురంకు చెందిన టిడిపికి చెందిన రైతులు సుఖవాసి సురేష్ బాబు, మేకా రాధాకష్ణ, కంఠమనేని మను, వేములపల్లి శివప్రసాద్, రావి వీరయ్యలు 1.50 లక్షల వ్యయంతో 9 ఎకరాల వరిగడ్డని కొనుగోలు చేసి రైతులకు అందజేశారు. కే కొత్తపాలెం సర్పంచ్ కాక్కిలి గడ్డ మాధవి, బొబ్బర్లంక సర్పంచ్ దోప్పలపూడి గంగాభవాని, మోపిదేవి మండల టిడిపి అధ్యక్షులు నడకుదిటి జనార్దన్ రావు పాల్గొన్నారు.

గన్నవరం : వాసవ్య మహిళా మండలి, హెచ్‌సిఎల్ ఫౌండేషన్ ద్వారా గురువారం దావాజీగూడెం గ్రామం గన్నవరం మండలంలో వరద బాధితులకు సహాయం అందించారు. దావాజీ గూడెం గ్రామం (గన్నవరం మండలం) లోని శ్రీ ముక్కామల జగదేశ్వరరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న 300 మంది వరద భాధిత పిల్లల కుటుంబాలకు నిత్యావసర సరుకులు, పరిశుభ్రత కిట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిఎల్ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసులు, మహేంద్ర కాసుల,కిషోర్ పాల్గొన్నారు.

గుడివాడ : ఎస్‌టియు నందివాడ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మూడు వందల మంది వరద బాధితులకు భోజనాలను అందజేశారు. నందివాడ మండలం జనార్ధనపురంలోని సహకార భవన్‌లో ఏర్పాటుచేసిన వరద బాధిత పునరావాస కేంద్రంలో స్థానిక ఎస్‌టియు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎం.వి.ఎస్.ఎన్ ప్రసాద్, ఎస్‌టియు జిల్లా శాఖ పూర్వ అధ్యక్షులు ఓ జేఎం వి హనుమంతరావు, అసోసియేట్ అధ్యక్షులు కె.వి సత్యనారాయణ పాల్గొన్నారు.

మోపిదేవి : వరద బాధితులకు దేశ విదేశాల నుంచి జనసేన పార్టీ నాయకులు అందిస్తున్న సహాయం అపూర్వమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం మోపిదేవి మండలం కే.కొత్తపాలెంలో 500 మంది వరద బాధితులకు అమెరికాలోని కొలంబస్ ప్రాంత ఎన్నారై ప్రదీప్ చందనం ఆర్థిక సహకారంతో నరసరావుపేట జనసైనికుల ఆధ్వర్యంలో రూ.రెండు లక్షలతో దుప్పట్లు, చీరలు, వస్త్రాలు అందించారు. జనసేన పార్టీ నరసరావుపేట నియోజవర్గ నాయకులు పొందుగుల వెంకటేశ్వరరావు, ముత్యాల మహేష్, చిలుకూరి శ్రీనివాసరావు (ఢిల్లీ శీను) పాల్గొన్నారు.

ఏచూరికి నివాళి

కలెక్టరేట్ (కృష్ణా) : సీతారాం ఏచూరి మతికి సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో కోనేరు సెంటర్లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కె. శర్మ ఫోటోకి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్, నగర కమిటీ సభ్యులు టి చంద్రపాల్, సిహెచ్ జయరావు, ఎండి యూనస్, ఐలు జిల్లా నాయకులు రావి వెంకట్రావు, కష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.వి. గోపాలరావు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రమాదేవి,ఐసీఇయూ డివిజన్ నాయకులు స్వామినాథన్, కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ బెనర్జీ, కార్యదర్శి పి రాజు,ముఠా యూనియన్‌ఉపాధ్యక్షులు జే నాగ శివ, డి సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


గుడివాడ : గుడివాడ సిపిఎంకార్యాలయం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరికి నివాళులర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు మురళీకష్ణ రెడ్డి, తమ్మిశెట్టి లక్ష్మణరావు, అలాగే సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పి రజిని, అరుణ, బొంతు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న ఎంపి

బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం : ఎంపి శివనాథ్

ప్రజాశక్తి కంచికచర్ల : వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. కంచికచర్ల మండల పరిధిలోని వరద ముంపు గురైన గ్రామాలైన చెవిటికల్లు గ్రామా%శీ%ను నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యతో పాటు ఆయా గ్రామాలలో గురువారం ఆయన పర్యటించారు.



రోటరీ అమరావతి క్లబ్ విరాళం

విజయవాడ : రోటరీ క్లబ్ అమరావతి సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి సిఎం సహాయ నిధికి రూ.3 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా వరద బాధితులకు రోటరీ సంస్థ చేస్తున్న సేవలు సుమారు 30 లక్షలు ఖర్చు చేశారని తెలిపారు. రోటరీ ఫౌండేషన్ 25,000 డాలర్స్ డిజాస్టర్ ఫండ్ శాంక్షన్ గురించి రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ నామిని గుత్తికొండ శ్రీరామ్ చెప్పగా రోటరీ సేవలను అభినందించారు. ఆహారం, దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ, వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహర్ష అసిస్టెంట్ గవర్నర్, డాఎం ప్రఫుల్ క్లబ్ ప్రెసిడెంట్, వినయ్ క్లబ్ సెక్రటరీ, డాక్టర్ సుదీప్తి, కిరత్ సింగ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వరద బాధితుల గుర్తింపులో వైఫల్యం

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జురు కేంద్రంలో వారం రోజులు కూర్చున్న భారీ వర్షాలకు గ్రామం మొత్తం వరదలకు ప్రజలు నానా అవస్థలకు గురయ్యారు. నివాస ప్రాంతాల్లో ఇళ్లల్లోకి వరద నీరు రావడంతో ఇంటిలో ఉండలేక సమీప బంధువుల కెళ్ళి తలదాచుకున్నారు. ఇళ్లలో నీరు చేరి ఇల్లు ఖాళీ చేసి ఇతర గ్రామాలకు వెళ్లిన వారిని అధికారులు గుర్తించలేదు. కనీసం వారిని పలకరించే వారే కరువయ్యారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తామని ప్రతిరోజు ప్రకటన చేస్తున్నారు. కనీస స్థానిక అధికారులు ఎవరు ఎన్ని రోజులు ఇబ్బంది పడ్డారు వారిని గుర్తించే పనిలో లేరు గత 15 రోజులు పని దినాలు లేకపోవడంతో కుటుంబాలు పోషించడం కష్టంగా ఉందని బాధితులు వాపోతున్నారు.

ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాలతో ఏచూరి అనుబంధం



2010 ఆగస్టులో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సిపిఎం అఖిలభారత విస్తృత సమావేశంలో మాట్లాడుతున్న ఏచూరి



పాపులర్ షూమార్ట్ అధినేత చుక్కపల్లి పిచ్చయ్యను పరామర్శిస్తూ...



విజయవాడ సిద్ధార్థ కళాశాలలో 2015లో జరిగిన సిపిఎం రాష్ట్ర మహాసభలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తూ...



2022లో విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లో జరిగిన సిపిఎం ప్రజారక్షణభేరి సభలో ప్రజాశక్తి చదువుతూ...



2010 ఆగస్టులో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సిపిఎం అఖిలభారత విస్తృత సమావేశానికి వచ్చిన సందర్భంలో శ్రీశ్రీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తూ



కృష్ణాజిల్లాకు వచ్చిన సందర్భంలో పార్టీ నేతలతో...



2010 ఆగస్టులో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సిపిఎం అఖిలభారత విస్తృత సమావేశానికి వచ్చిన సందర్భంలో పిఎన్‌ఎం కళాకారులతో....



విజయవాడలో జరిగిన సిపిఎం 50వ వార్షికోత్సవ సభలో మాట్లాడుతూ....



2022లో విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లో జరిగిన సిపిఎం ప్రజారక్షణభేరి సభకు ర్యాలీగా వెలుతూ...



విజయవాడ సిద్ధార్థ కళాశాలలో 2015లో జరిగిన సిపిఎం రాష్ట్ర మహాసభకు ఏచూరిని తోడ్కొని వస్తున్న పార్టీ శ్రేణులు



విజయవాడ సిద్ధార్థ కళాశాలలో 2015లో జరిగిన సిపిఎం రాష్ట్ర మహాసభలో మాట్లాడుతూ...